




# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 28 | ఆగస్టు | 2023 | పేజీలు : 9



# ఆకాశంలో ప్రగతి దర్పణం

### కోమటి చెరువుపై అద్భుత డ్రోన్ షో

### వేలాదిగా తరలివచ్చిన జనసంద్రం

సిద్దిపేట, ఆగస్టు 27, మనం న్యూస్ ప్రతినిధిః అభివృద్ధికి కేరాఫ్ సిద్దిపేట. సిద్దిపేట అంటే యావత్ తెలంగాణకే రోల్ మోడల్. రాష్ట్రంలో ఏ కార్యక్రమానికి స్ఫూర్తిగా నిలవాలన్నా దేశంలో అద్భుత ప్రగతి జరగాలన్నా అది సిద్దిపేటతోనే మొదలవుతున్న విషయం తెలిసిందే. సిద్దిపేట అభివృద్ధి ఇన్నాళ్ల మీడియా ద్వారా మాత్రమే కనిపించేది, వినిపించేది. దీనికి భిన్నంగా ఆదివారం సాయంత్రం తం భూమికి 300 మీటర్ల ఎత్తున కారుమబ్బులు కమ్మిన వినీలాకాశంలో సిద్దిపేట ప్రగతి దర్పణం ఆవిష్కృతమైంది. సిద్దిపేట ప్రగతి ఆకాశమంతా చాటేలా తొట్టతొలిసారిగా సిద్దిపేటలో నిర్వహించిన డ్రోన్ షోకు అద్భుత స్పందన లభించింది. మూడు రోజుల ముందుగానే రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కోరిక మేరకు డ్రోన్ షో నిర్వహించనున్నామని ప్రకటించింది మొదలు అద్భుతమైన ఈవెంట్ కోసం ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూసి కోమటి చెరువుకు తరలి రాగా ఆకాశంలో డ్రోన్‌లు సిద్దిపేట ప్రగతి చిహ్నాలను ప్రతిబింబించాయి. తెలంగాణ రాష్ట్ర పటం, సిద్దిపేటలోని కోటిలింగేశ్వర స్వామి ప్రతిమ, రంగనాయక సాగర్, కోమటి చెరువుపై నిర్మించిన కేబుల్ బ్రిడ్జి, వేయి పడకల మెడికల్ కళాశాల, ఐటి టవర్, లాల్ కమాన్, పేరిణి శివతాండవం, కేసీఆర్, హరీష్‌రావు చిత్రాలను డ్రోన్‌లతో ఆకాశంలో ఆవిష్కరింపజేయగా జనసంద్రం పులకించింది. 16 నిమిషాల పాటు ప్రతి ఒక్కరు ఆ షోను చూస్తూ గొప్ప అనుభూతికి లోనయ్యారు.

మిగతా 2లో..









# స్టడీ టూర్ లాంటిది సిద్దిపేట

### ఉద్యమమైనా, అభివృద్ధి అయినా మేమంతా ఆయననే అనుసరిస్తాం

### ప్రాణమున్నంత వరకు కేసీఆర్‌తోనే మా పయనం

### రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట, ఆగస్టు 27, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేటకు వస్తున్నామంటేనే ఏదో కొత్త విషయాన్ని తెలుసుకునేందుకు వస్తున్నట్లుగా భావిస్తామని, సిద్దిపేట అంటే మా అందరికీ స్టడీ టూర్ లాంటిదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం కోమటిచెరువు తీరంపై పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ షోలో పాల్గొనేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాడు ఉద్యమమైనా, నేడు అభివృద్ధి అయినా మాకు మంత్రి హరీష్‌రావే స్ఫూర్తి. ఒకనాడు గత ప్రభుత్వాల్లో మంత్రులు నెలల తరబడి ప్రజలకు కనిపించే వారు కాదని, ప్రతినిత్యం ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నది

మిగతా 2లో..





# దుబ్బాకకు త్వరలో నూతన కోర్టు భవనం

### ప్రస్తుత కోర్టులో రోజు రోజుకు పెరుగుతున్న రద్దీ

### స్థలాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి రఘురాం, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



8లో

# మృతుని కుటుంబానికి నక్క రాములు గౌడ్ ఆర్థిక సాయం



గజ్వేల్, ఆగస్టు 27, మనం న్యూస్ః గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలో 7వ వార్డుకు చెందిన బడే భాస్కర్ మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి చంద్రయ్య, పార్టీ యూత్ వర్కింగ్ అధ్యక్షులు మన్నె కృపానందం, నాయకులు బడే రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం
### పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్



దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలోని పోలింగ్ బూత్‌ను జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదివారం సందర్శించారు. మండల వ్యాప్తంగా పోలింగ్ పరిశీలించాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన వారందరినీ నూతన ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులుంటే సరి చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సుజాత, సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ ఆర్ఐ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి
### అంజిరెడ్డి రూ. 1 లక్ష విరాళం



జగదేవ్‌పూర్, ఆగస్టు 27, మనం న్యూస్ః జగదేపూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో హనుమాన్ యూత్ 30 సంవత్సరాలు పూరిత చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సమావేశానికి బట్టు అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పున్నిర్మాణం కోసం బట్టు అంజిరెడ్డి రూ. 1 లక్ష విరాళం అందించారు. తీగుల్ గ్రామస్తులు, యూత్ సభ్యులు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలన్నారు. ప్రభుత్వం తరుపున కానీ వ్యక్తిగతంగా గానీ అవసరమైన సహకారం అందిస్తామన్నారు.

# ఆకాశంలో ప్రగతి దర్పణం

మొదటి పేజీ తరువాయి..

**–ఆకట్టుకున్న ఫైర్ వర్క్స్**

డ్రోన్ షోతో పాటు చివరలో భారీ బాణాసంచాను కాల్చడంతో ఆకాశమంతా టపాసుల వెలుగుల్లో తలుకులీనింది.

**–సింగర్ గీతా మాధురి ఆట పాట**

డ్రోన్ షో కార్యక్రమానికి వచ్చిన ఆహుతును ఆకట్టుకునేందుకు ప్రముఖ సింగ్ గీతా మాధురి పర్యవేక్షణలో నిర్వహించిన లైవ్ సింగింగ్ యువత, కుర్రకారును కట్టి పడేసింది.

**–మిల్లెట్ మార్వెల్స్‌కు అపూర్వ స్పందన**

డ్రోన్ షో సందర్భంగా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి తృణ ధాన్యాల పట్ల అవగాహన, తృణధాన్యాల వల్ల కలిగే మేలును వివరించేలా ఏర్పాటు చేసిన మిల్లెట్ మార్వెల్ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కొర్రలు, సజ్జలు, సున్నుండలు, సకినాలు వంటి పదార్థాలను కొనుక్కొని రుచి చూసేందుకు జనాలు ఆసక్తి కనబరచడం కనిపించింది.

**–సతీసమేతంగా హాజరైన ప్రముఖులు**

రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రోన్ షోను తిలకించేందుకు ప్రముఖులు సైతం సతీసమేతంగా తరలి వచ్చారు. మంత్రి హరీష్‌రావు తన సతీమణి శ్రీనితతో కలిసి రాగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా



పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు తదితరులు కుటుంబ సభ్యులతో హాజరుకాగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జిల్లా జడ్జి రఘురామ్, పోలీస్ కమీషనర్ శ్వేత తదితరులు హాజరయ్యారు.



## జగదేవ్‌పూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా కోనమైన బాలయ్య

గజ్వేల్, ఆగస్టు 27, మనం న్యూస్ః ముదిరాజ్‌లు తమ హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ముదిరాజ్ సంఘం మండల అద్యక్షులు రాగుల రాజు, ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ అన్నారు. ఆదివారం జగదేవ్‌పూర్‌లో ముదిరాజ్ గ్రామ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కోనమైన బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లు తమ హక్కుల కోసం ఇకపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అసెంబ్లీ స్థానాల్లో ప్రభుత్వ పాలకులు ముదిరాజ్‌లకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. అలాగే ముదిరాజ్లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చాలని, అన్ని రంగాల్లో ముదిరాజ్‌లకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజ్‌లకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో సమిష్టిగా ఉండి ముదిరాజ్‌లకు అండగా ఉంటూ ఎక్కడ అవకాశాలుంటే అక్కడ ముదిరాజ్ బిడ్డలు ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, రవి, మల్లేశం, ఆంజనేయులు, కర్ణాకర్, యువజన ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి కొంపల్లి శ్రీను, మండల ముఖ్య సలహాదారులు బలరాం, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్టడీ టూర్ లాంటిది సిద్దిపేట



మొదటి పేజీ తరువాయి..

తామంతా హరీష్‌రావునే చూసి నేర్చుకున్నామన్నారు. ఏ దేశం వెళ్లినా, ఏది కొత్తగా కనిపించినా అది సిద్దిపేటలో ఉండాలనే తపన హరీష్‌రావుదని, సిద్దిపేట హరీష్‌రావుకు గుండెకాయ అన్నారు. రాబోయే అతికొద్ది రోజుల్లోనే సిద్దిపేట మరో సింగపూర్ కాబోతోందని, తెలంగాణలోనే పర్యాటక క్షేత్రంగా సిద్దిపేట ముందు వరుసలో నిలువనుందన్నారు. సిద్దిపేట ప్రజల కోసం ఎప్పుడూ ఏదో చేయాలనే తపన ఉన్న హరీష్‌రావు ఏది అడిగినా తాము కాదనే పరిస్థితే ఉండదని, హరీష్‌రావు కోరిన వాటన్నింటినీ మంజూరు చేస్తామన్నారు. నాడు ఉద్యమమైనా, నేడు ప్రభుత్వంలో ఉన్నా తమ పయనమంతా కేసీఆర్‌తోనేనని, ప్రాణమున్నంత వరకు ఆయనవెంటే ఉంటామన్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేళ హైదరాబాద్‌లో నిర్వహించిన డ్రోన్ షోతో అనుభూతికి లోనయ్యా. ఆ అనుభూతి సిద్దిపేట ప్రజలు సైతం పొందాలనే తపనతోనే సిద్దిపేటలోనూ డ్రోన్ షో ఏర్పాటు చేశామన్నారు. కోమటి చెరువును సుందర ప్రదేశంగా మార్చామని, మరికొన్ని కార్యక్రమాలు చేయాలన్నది తమ ఉద్దేశ్యమని, ఇందుకు పర్యాటక శాఖ మంత్రి అంగీకరించి మంజూరీ ఇవ్వాలన్నారు. దసరా నాటికి నెక్లెస్ రోడ్డు పూర్తికాబోతుందని, కొద్ది రోజుల్లో సిద్దిపేటలో స్కై రెస్టారెంట్ మంజూరు చేయాలని, అత్యంత ఎత్తులో కూర్చొని రెస్టారెంట్‌లో భోజనం చేస్తూ సిద్దిపేట అందాలన్నీ ప్రజలు చూడాలన్నదే తమ కోరిక అన్నారు. అదేవిధంగా టర్నల్ అక్వేరియం, వర్చువల్ రియాలిటీ డోమ్ థియేటర్ కావాలన్నారు. త్వరలోనే రియల్ రైల్ సిద్దిపేటకు రాబోతుందని, రంగనాయక సాగర్ డెస్టినేషన్ సెంటర్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి రఘురామ్, జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమీషనర్ శ్వేత, జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, ఆగస్టు 27, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కొత్తింటి వెంకటయ్య గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబానికి మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, సంయుక్త కార్యదర్శులు రాచమల్ల పాండు, వడ్లకొండ రవి, రాచకొండ శ్రీను, మునిగడప రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపియే

### -కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి

### -బిజేపి అస్సాం ఎమ్మెల్యే అమియా కేఆర్ భుయాన్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 27, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనపై అన్ని వర్గాల్లో అసంతృప్తి నెలకొందని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపి ఉంటుందని బీజేపి అస్సాం ఎమ్మెల్యే అమియా కేఆర్ భుయాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దేవి గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్‌లో భాగంగా జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బీజేపి అధికారంలోకి రావాలని, బీజేపితోనే అనిన వర్గాలకు సమన్యాయం లభిస్తుందన్నారు. ఈనెల 20 నుండి 27వ తేదీ వరకు సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ అభివృద్ధి కనిపించలేదన్నారు. ప్రజలు కేసీఆర్ పాలనతో విసుగుచెంది ఉన్నారని, మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బీజేపితోనే సాధ్యమన్నారు. కేసీఆర్ కుటుంబం లక్షల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి విలాసవంతమైన రాజభోగాలను అనుభవిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిసిలను, రైతులను, మహిళలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టాలని చూస్తున్నారని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ ఎస్‌కు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఈ సమావే శంలో బీజేపి నాయకులు వంగ రామచంద్రారెడ్డి, ఉపేందర్‌రావు, ఉడుత మల్లేశం యాదవ్, గోనె మార్కండేయులు, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




### -పట్టణంలో బీజేపి భారీ బైక్ ర్యాలీ

జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వడ్డేపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్ వద్ద నుండి వేములవాడ కమాన్, పాత బస్టాండ్, రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీలో బీజేపి శ్రేణులు పాల్గొని బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్, నరేష్, వెంకటేశం, కుమార స్వామి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ముదిరాజ్‌లకు సముచిత న్యాయం కల్పించాలి

### సిద్దిపేట జిల్లా ముదిరాజ్ నాయకులు ఎల్లా ప్రవీణ్

కొమురవెల్లి, ఆగస్టు 27, మనం న్యూస్ః ముదిరాజ్‌లకు రాజకీయ పరంగా, ఆర్థికంగా ఎదుగుదలకు సముచిత న్యాయం కల్పించాలని జిల్లా ముదిరాజ్ నాయకులు ఎల్లా ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్‌లు ప్రవీణ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొమురవెల్లిలో నిర్వహించిన బైక్ ర్యాలీలో భాగంగా ప్రభుత్వం కానీ, ప్రతిపక్ష పార్టీలు కానీ ఎవరైనా సరే ముదిరాజ్‌లకు సముచిత న్యాయం కల్పించాలన్నారు. శాసన సభ్యులు, స్థానిక సంస్థల్లో ముదిరాజ్‌లకు అవకాశాలు కల్పించాలని, ముదిరాజ్‌లకు అవకాశం ఉన్నచోట ఎమ్మెల్యే టికెట్ కూడా కేటాయించాలన్నారు. లేనిపక్షంలో అన్ని నియోజకవర్గాల్లోని ముదిరాజ్‌లంతా ఏకమై ఎమ్మెల్యేగా నామినేషన్ వేస్తామని, మా ఓట్లు మేమే తెచ్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ సభ్యులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.








# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్యుల సమావేశం

### జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి

కొమురవెల్లి, ఆగస్టు 27, మనం న్యూస్ః మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి ఆధ్వర్యంలో సంఘం ఏకగ్రీవ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షులు పాశం రమేష్, ఉపాధ్యక్షులు మల్లం బాలయ్య, కార్యదర్శి దండు నరసింహులు, డైరెక్టర్లు తేలు పెద్దలు,మైపాల్, తేలు బాలయ్య, పుల్లంపల్లి సాయిలు, మల్లం కృష్ణయ్య, చింతల కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో వార్డు మెంబర్ స్థాయి నుండి నామినేషన్ పోస్టుల వరకు మత్స్యకారులకు ప్రాధాన్యత కల్పించని పార్టీలకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. గ్రామంలో తీర్మానం చేసి తమకు సీట్లివ్వని బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయమని తీర్మానం కూడా చేశామన్నారు. బిఆర్ఎస్ పార్టీ వైఖరి మార్చుకోకపోతే ఎన్నికల్లో బిసిలంతా ఐక్యతగా ఉండి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో రసూలాబాద్ ఉప సర్పంచ్ అన్నబోయిన సురేష్, వార్డు సభ్యులు దండు బాలచందర్, సున్నం కనకయ్య, బరిగె కిష్టయ్య, మల్లన్న, నర్సింలు, దీకొండ నర్సింలు, అన్నబోయిన నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లకు రాజకీయాల్లో సముచిత గౌరవం కల్పించాలి

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్ః ముదిరాజ్‌లకు రాజకీయాల్లో సముచిత గౌరవం ఇచ్చిన పార్టీలకే ముదిరాజ్‌ల మద్ధతు ఉంటుందని కొండపాక మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిర్ర రాజు ముదిరాజ్ అన్నారు. ఆదివారం కొండపాక మండలం దుద్దెడలో ముదిరాజ్‌ల మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు రాష్ట్రంలోని అన్ని రాజకీయా పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఇటీవల ప్రకటించిన బిఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ల కేటాయింపుల్లో ముదిరాజ్‌లకు ఒక్క అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ముదిరాజ్‌ల మద్ధతు ఉండాలంటే తప్పనిసరిగా ముదిరాజ్‌లకు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్, నరసింహులు, కొండల్, భాస్కర్, సుదర్శన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవేందర్‌రెడ్డిని పరామర్శించిన మంత్రి హరీష్‌రావు



కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్‌: ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి మాతృమూర్తి చిట్టి లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. ఆదివారం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఆదివారం మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. దేవేందర్‌రెడ్డిని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితోపాటు నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వరికగ్ ప్రెసిడెంట్ దేవి రవందర్, నాయకులు గుడాల భాస్కర్, అనంతుల ప్రశాంత్, రాగల దుర్గయ్య, నూనె కుమార్, చింతల సాయిబాబా, పోల్కంపల్లి నరేందర్, సురేందర్, అమరేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో శ్రావణమాస బోనాలు




కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్‌: కుకునూరుపల్లిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి ఓడిబియ్యం, బోనాలు సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు, సంఘ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి



భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షలుడ కాసం నవీన్, ఉప్పల పాండురంగం, కుకునూరుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య



కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్‌: కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన అమ్ముల లక్ష్మణ్ (25) అనే యువకుడు ఆదివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెలికట్ట గ్రామానికి చెందిన లక్ష్మణ్ తన తండ్రి ఆరు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. సోదరుడైన భాస్కర్ లక్ష్మణ్‌లను తల్లి అనసూయ ఇద్దరినీ వదిలిపెట్టి తల్లిగారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటి నుండి వీరిద్దరూ నానమ్మ వద్ద ఉంటున్నారు. లక్ష్మణ్ టైల్స్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మణ కొన్ని రోజుల నుండి తల్లిదండ్రులు లేరని బాధపడుతూ తాగుడుకు బానిసై తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లి వెలికట్ట శివారులోని వాగు వద్ద వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఓటరు నమోదు కేంద్రం పరిశీలించిన ఆర్డీఓ

కొండపాక, ఆగస్టు 27, మనం న్యూస్‌: కుకునూరుల్లిలో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్ ఆదివారం పరిశీలించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉన్నా, ఓటరు జాబితాలో ఓటరు పేరు లేకపోయినా బిఎల్‌ఓల ద్వారా నమోదు చేయించుకోవాలని, తప్పులుంటే సరి చేయించుకోవాలన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో సైతం రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కుకునూరుపలి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఆర్‌ఐ సత్యనారాయణ, బిఎల్‌ఓలు శ్రీధర్, భాగ్యలక్ష్మి, పరిపూర్ణ ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న రాగుల రాజు



జగదేవ్‌పూర్, ఆగస్టు 27, మనం న్యూస్‌: జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కొట్టాల యాదగిరి కూతురు శ్యామల వివాహా నికి జనహృదయ నేత, జగదేవ్‌పూర్ ము దిరాజ్ సంఘం మం డల అధ్యక్షులు రాగుల రాజు రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టా యాదగిరి కూతురు శ్యామల వివా హానికి ఆర్థికసాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సేవ చేయడం ద్వారానే సంతృప్తి లభిస్తుందన్నారు. ఆడబిడ్డ పెళ్లికి సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక పథకం ద్వారా అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ బాలకిషన్, రాగుల నర్సింలు, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

### ఎంపి ప్రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిద్దాం



దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్‌: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపి రభాకర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బిఆర్ఎస్‌వి నాయకులు సంభారపు నాగరాజు అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థి యువత కమిటీలు నియమించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులుగా వీరమ్మ స్వామి, ఉపాధ్యక్షులుగా మేడ్చల్ శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులుగా వీరాం నర్సింలు, ఉపాధ్యక్షులుగా గుంజ బాలకృష్ణ, సల్వార్‌లను ఎన్నుకున్నారు. స్వరాష్ట్రంలో సంక్షేమ ఆసరా పింఛన్‌లు, రుణమాఫీ, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ యువతను చైతన్యపరిచే క్రమంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరమ్మ మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్‌కుమార్, యూత్ నాయకులు, మండల నాయకులు ప్రేమ్‌కుమార్, కుమ్మరి నవీన్, రమేష్, గుంటి గోపి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను మరిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### -రెడ్డి కార్పోరేషన్‌కు కట్టుబడి ఉండాలి
### -పేద రెడ్డిల కోసం పాటుపడే పార్టీకే రెడ్డిల మద్ధతు
### -రాష్ట్ర రెడ్డి జేఏసి అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి

దుబ్బాక టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద రెడ్డిల సంక్షేమం కోసం కృషి చేస్తానని మాట ఇచ్చి విస్మరించిందని, సార్వత్రిక ఎన్నికల్లోపు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని రాష్ట్ర రెడ్డి జేఏసి అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక మండల రెడ్డి జేఏసి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రెడ్డి కార్పోరేషన్ చేసి ఐదు వేల కోట్ల నిధులతో ఏర్పాటు చేస్తామని హామీనిచ్చిందని, కానీ ఇంత వరకు కార్పోరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది రెడ్డిలు తమ ప్రాణాలు కోల్పోయారని, వారిలో ఇషాన్‌రెడ్డి, యాదవరెడ్డి వంటి ఎంతో మంది పేద రెడ్డిలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించారన్నారు. నేడు గ్రామాల్లో పేద రెడ్డిలకు ఉపాధి లేక పట్టణాల్లో కూలీ





పనులు, ఆటో నడుపుకుంటూ తమ జీవితాలను వెల్లదీస్తున్నారని, అగ్రవర్ణ కులాల పేరుతో అటు రిజర్వేషన్ లేక ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీ లేక తమ ఉపాధిని కోల్పోతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లు మేనిఫెస్టోను భగవద్గీతగా పేర్కొన్నారని, అందులో పేర్కొన్న ప్రతి పథకాన్ని వర్తింపజేస్తామని హామీనిచ్చి రెడ్డి సోదరులను మోసం చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదల కోసం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో అమలు కోసం రెడ్డి జేఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కూడా దుబ్బాక వేదికగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో కూడా రెడ్డిలకు న్యాయం చేస్తామని చెప్పారని, ఎన్నికలు అయిపోగానే రెడ్డిలను ఈ ప్రభుత్వం దూరం పెట్టిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కార్పోరేషన్ ఏర్పాటుకు కృషి చేసే పార్టీకే రెడ్డిల మద్ధతు ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లోపు తమ హామీలను నిలబెట్టుకోకపోతే గ్రామాల్లోకి ప్రచారానికి వచ్చే రాజకీయ నాయకులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యక్షులు బుట్టమ్మగారి మాధవరెడ్డి, గజ్వేల్ రెడ్డి జేఏసి అధ్యక్షులు కృష్ణారెడ్డి, దుబ్బాక మండల అధ్యక్షులు గడీల జనార్ధన్‌రెడ్డి, నాయకులు అమ్మన జీవన్‌రెడ్డి, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చమ్మగారి రాంరెడ్డి, అమ్మన వరదారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి... సేవ ... అన్నింటా ముందంజ

**-మత సామరస్యానికి ప్రతీకగా తెలంగాణ**

**-మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి**

**-రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట రూరల్, ఆగస్టు 27, మనం న్యూస్ః బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో నిలపడమే కాకుండా అవసరమైన వారికి ఆపదలో ఆదుకుంటూ సేవ చేసే గొప్ప మనసుతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలు, అన్ని మతాల వారిని సమానంగా చూస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ దోహదపడుతుందన్నారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని నిమ్రా గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో సామాజిక సేవకులు అతిక్ అహ్మద్, సజ్జు బాయ్‌తోపాటు సుమారు వంద మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా, మంత్రి హరీష్‌రావు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈస ందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని, అదేవిధంగా ప్రజా సేవ చేయాలనే సత్సంకల్పం ఉన్న నాయకులు పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా





ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఐదు ప్రాంతాల్లో తన సొంత ఖర్చులతో ఉచిత భోజనం అందించడం జరుగుతుందన్నారు. ఇలా పార్టీ పరంగా, సామాజిక సేవా దృక్పథంతో బిఆర్ఎస్ పార్టీ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. గూడు లేని నిరుపేదల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేటలో 2600 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించిందని, అందులో పేద ముస్లిం కుటుంబాలకు 650 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తొమ్మిదేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. హిందువులకు బతుకమ్మ చీరల పంపిణీ మాదిరిగా మైనార్టీలకు రంజాన్ తోఫా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు పెళ్లి చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే పేద ముస్లిం తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచేందుకు షాదీ ముబారక్ పథకాన్ని సైతం అందిస్తుందన్నారు. ఒక్క రూపాయి లోన్ కట్టకుండా లక్ష రూపాయల మైనార్టీ బంధు అందించడం జరుగుతుందని, ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం సిద్దిపేటలోనే హజ్ హౌజ్‌ను నిర్మించుకోవడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమంలో భాగంగా తంజీమ్‌లకు సహాయార్థం రూ. 20 లక్షలు అందించడం జరిగిందని, సీఎం కే సీఆర్ మైనార్టీలను కడపులో పెట్టుకొని కాపాడుతున్నారన్నారు.

## మృతుని కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ భరోసా



దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని సతీమణి రేణుక రెండేళ్ల క్రితం మృతి చెందింది. దీంతో వారి ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మిగిలారు. విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ వారు ఆదివారం వారిని పరామర్శించి రూ. 3500 విలువ గల నిత్యావసర సరుకులు, రూ. 11500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రం తులసీదాస్, జనరల్ సెక్రటరీ మంగపిల్లి కిరణ్‌కుమార్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస బోనాలు దర్శించుకున్న కాట శ్రీనివాస్‌గౌడ్



రామచంద్రాపురం, ఆగస్టు 27, మనం న్యూస్ ప్రతినిధిః శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా రామచంద్రాపురంలోని బొంబాయి కాలనీ, శ్రీనివాస్‌నగర్ కాలనీలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు చాలా విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో 111 డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, 112 డివిజన్ ప్రెసిడెంట్ ఈశ్వర్‌సింగ్, సతీష్ గౌడ్, సంగారెడ్డి మైనార్టీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, నవీన్ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ సంగారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయాలి

**-ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున అభిమానుల నినాదాలు**



సంగారెడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి ఎమ్మెల్యేగా సతీష్ ముదిరాజ్ పోటీ చేయాలని ఎన్ఎస్ఎం యువసేన సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆదివారం మల్కాపూర్‌లో ఎన్ఎస్ఎం యువసేన ఆధ్వర్యంలో సతీష్ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ ముదిరాజ్ అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి ఎమ్మెల్యేగా నిలబడి భారీ మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టాలని అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తే ముందుండి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలు, అభిమానుల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనూహ్య స్పందన వస్తుందని, త్వరలోనే కార్యకర్తలు, అభిమానులు, ప్రజలతో చర్చించి నిర్ణయం ప్రకటిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## మహిళలకు కుట్టుమిషన్‌లు నిత్యావసరాల పంపిణీ

**జంగయ్య ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చేయూత**

**అర్హులకు ఇళ్ల స్థలాలు అందించడానికి కృషి చేస్తా**

పటాన్‌చెరు, ఆగస్టు 27, మనం న్యూస్ః పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్ల గ్రామంలోని మహిళల జీవనోపాధికై 65 మందికి కుట్టుమిషన్లు, 125 మందికి నిత్యావసర వస్తువులను పెద్దకంజర్ల మాజీ ఎంపిటిసి ఈరగల్ల లక్ష్మి జంగయ్య వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పంపినీ చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈరగల్ల జంగయ్య పేర్కొన్నారు. అలాగే అర్హులైన పేద వారికి ఇళ్ల స్థలాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో అందిస్తామన్నారు. గ్రామంలో ఎవరైనా పేదవారు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయం నిమిత్తం 50 నుండి 100 బస్తాల సిమెంట్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యనోల్లమైసయ్య, తెరాస ప్రెసిడెంట్ నవాబు, వార్డు మెంబర్ లక్ష్మణ్, యువజన నాయకులు శ్రీకాంత్, ముత్యాలు, శ్రీనివాస్, శేఖర్ పాల్గొన్నారు.



## సాహితీ హెచ్‌పి గ్యాస్‌లో నీళ్లు

**-కొడకంచిలో గ్యాస్ సిలిండర్‌లో నీళ్ల కలకలం**

**-గ్యాస్ సిలిండర్‌లో ఐదు లీటర్ల నీరు**





జిన్నారం, ఆగస్టు 27, మనం న్యూస్ః జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో సాహితి హెచ్‌పి గ్యాస్ నర్సాపూర్ ఏజెన్సీకి చెందిన సిలిండర్లలో నీళ్లు రావడం కలకలం రేపిం ది. గ్రామీణ ప్రాంతాల్లో ప్ర భుత్వం ఇచ్చే రాయితీకంటే ఎక్కువగా డిస్ట్రిబ్యూటర్లు రూ. 1250ల చొప్పున వసూ లు చేస్తున్నారు. అయినప్పటికీ సిలిండర్ ఉండవలసిన దానికంటే మరీ తక్కువ బరువుతో ఉండడం విశేషం. స్థానికుల కథనం ప్రకారం సిలిండర్లు త్వరగా అయిపోవడం, బుకింగ్ లేకుండా బ్లాక్‌లో కొనుగోలు చేయడం, సిలిండర్లలో నీరు ఉండడం వల్ల అగ్ని ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఎలాంటి భద్రత ప్రమాణాలు లేకుండా హెచ్‌పి గ్యాస్ రోజుల తరబడి గ్రామాల్లో గ్యాస్ సరఫరా చేస్తుందని, కానీ గ్యాస్ సిలిండర్ అధిక బరువు లేకపోవడం, గ్యాస్‌లో నీరు ఉండడం వల్ల చాలా ప్రమాదాలకు గురవుతున్నా రన్నారు. అంతేకాకుండా మిగతా ఏజెన్సీకి సంబంధించిన ఇండేన్ గ్యాస్ సిలిండర్ ఎక్కువ రోజులు వస్తుందన్నారు. సాహితి హెచ్‌పి గ్యాస్ ఎజన్సీ వారిని విచారించగా ఇలాంటి పొర పాట్లు కొన్నిసార్లు తెలియకుండా జరుగుతుంటాయని ఏజెన్సీ యజమాని ప్రశాంత్ తెలిపారు.

# దివ్యాంగుల ఆత్మగౌరవం పెంచిన కేసీఆర్

**-గృహలక్ష్మి పథకంలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్**

**-జిల్లాలో 167 మంది పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు**

సిద్దిపేట, ఆగస్టు 27, మనం న్యూస్ ప్రతినిధిః సమాజంలో అందరితో సమానంగా తలెత్తుకొని జీవించేలా దివ్యాంగుల పింఛన్‌ను పెంచి సీఎం కేసీఆర్ దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. దివ్యాంగులను గౌరవించి వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో దివ్యాంగులకు పింఛన్ పెంపు పత్రాల పంపిణీ, నూతన పింఛన్ మంజూరు, బీడీ టేకేదార్లకు నూతన పింఛన్, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిరంతరం బలోపేతం చేస్తూనే ఆయా వర్గాల వారికి సమయానుసారంగా ఆర్థిక ప్రోద్బలం అందిస్తున్నారన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో వందల్లో ఉన్న పింఛన్ నేడు స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వేలల్లో పొందుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేసి రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ తెలంగాణలో డిక్లరేషన్ చేసే ముందు అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఖర్గే మొదట డిక్లరేషన్ చేసి ఇక్కడ







డిక్లరేషన్ చేయాలని ఆయన దుయ్యబట్టారు. నేటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వేయి రూపాయల పింఛన్ మాత్రమే ఇస్తున్నారని, వారు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏం మేలు చేస్తారని ప్రశ్నించారు. బీజేపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వేయికి మించి పింఛన్ ఇవ్వడం లేదని, రాష్ట్రంలో 5 లక్షల పైచిలుకు దివ్యాంగులున్నారని, వారి పట్ల బిఆర్ఎస్ ఎల్లప్పుడూ తన ప్రేమను చాటుతూనే ఉంటుందన్నారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన కల్పించారని, సీఎం కేసీఆర్ దివ్యాంగుల కోసం చేస్తున్న కృషికి ఫలితంగా వచ్చే ఎన్నికల్లో మూడవసారి ముఖ్యమంత్రిగా దీవించాలని కోరారు. అదేవిధంగా బీడీ కార్మికులతోపాటు టేకేదార్లకు రూ. 2016 పింఛన్ అందిస్తున్నామని, జిల్లాలో పని చేస్తున్న 167 మంది పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని, మిగతా 11 మందిని కూడా త్వరలోనే రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తుర్వులు జారీ చేస్తామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి గ్రామానికి ఒక పంచాయతీ సెక్రటరీని నియమించి వారికి ఉపాధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు తమకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వర్తించి సిద్దిపేట జిల్లాకు అవార్డుల పంట పండించారని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారు. ఇకపై కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని, సీఎం కేసీఆర్ ఆలోచనలను అమలు చేస్తూ ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, జెడ్పి ఛైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీలు వంటేరు యాదవరెడ్డి, కూర రఘోత్తంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ తదితరులు పాల్గొన్నారు.



**-కుల సంఘాలకు ప్రొసీడింగ్‌లు అందజేత**

కుల సంఘ భవనాలు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని, నియోజకవర్గ పరిధిలోని సిద్దిపేట రూరల్ మండలంలోని ఆయా గ్రామాల్లో వివిధ కుల సంఘాలకు భవనాలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. రాంపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌కు రూ. 10 లక్షలు, బండచర్లపల్లి విలేజ్ ఫంక్షన్ హాల్‌కు రూ. 5 లక్షలు, చిన్నగుండవెల్లి ముదిరాజ్ కమ్యూనిటీ, ఇర్కోడు విలేజ్ ఫంక్షన్ హాల్‌కు రూ. 10 లక్షల చొప్పున, తోర్నాల రజక కమ్యూనిటీ హాల్‌కు రూ. 3 లక్షలు, తోరానల మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్‌కు రూ. 6.50 లక్షలు, నంగునూరు మండలం కొండంరాజ్‌పల్లి విలేజ్ పంక్షన్ హాల్‌కు రూ. 15 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.

**-కరాటేతో క్రమశిక్షణ... ఫిట్‌నెస్**

నేటి కాంలో చాలా మంది యువత చెడు అలవాట్లకు బానిస కావడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారని, కరాటే వంటి ఆత్మ రక్షణ విద్యను నేర్చుకోవడం ద్వారా శారీరక, మానసిక ధృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఫిట్‌నెస్ బాగుంటుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ రెండవ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్‌షిప్ ఆధ్వర్యంఓ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి హరీష్‌రావు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతోపాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఆత్మరక్షణలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా విద్యార్థినిలు, మహిళలు ఈ విద్యను అభ్యసించాలని సూచించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఇంద్రకరణ్ గ్రామ యువకులు

**సాదరంగా ఆహ్వానించిన సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్**





సంగారెడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింత ప్రభాకర్‌ను ప్రకటించడం పట్ల ఇంద్రకరణ్ గ్రామ యువకులు హర్షం వ్యక్తం చేశారు. కంది మండలం ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన యువకులు సంగారెడ్డి బిఆర్ ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ సమక్షంలో మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు చింత ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం గ్రామం నుండి పార్టీలో చేరిన యువకులకు చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న వ్యక్తి చింత ప్రభాకర్ అని, రానున్న ఎన్నికల్లో యువత పూర్తి సహకారం తనకు అందిస్తామని, ఆయన గెలుపులో కీలక పాత్ర పోషిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు నరహరి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

**ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గజ్వేల్, ఆగస్టు 27, మనం న్యూస్ః అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతగానో అండగా నిలుస్తుందని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌కు చెందిన ఎర్ర స్వప్నకు రూ. 60 వేలు, దర్ని మల్లమ్మకు రూ. 25 వేలు మంజూరు కాగా ఆ చెక్కులను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్డాతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు అండగా, ఆర్థిక భరోసాగా నిలుస్తుందన్నారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న వారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే విధిగా డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే ముఖ్యమంత్రి ప్రధాన ఎజెండాగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజామొద్దీన్, వడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు కట్టలేక పురుగుల మందు తాగిన వ్యక్తి

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**



దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయపల్లి గ్రామానికి చెందిన మస్కూరి నగేష్ విఆర్ఏ అసలుదారునిగా పని చేస్తున్నాడు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఏలను అసలుదారులుగా క్రమబదీధకరణ చేస్తూ వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన క్రమంలో నగేష్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో సబ్ ఆర్డినేట్‌గా ఉద్యోగం పొందాడు. గ్రామంలోని విఆర్ఏ వోటాబందీదారులకు రూ.55 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నాడు. డబ్బులు చెల్లించే వాయిదా ఆగస్టు 26వ తేదీన ఉన్నందున డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో మనస్థాపానికి గురై గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వాసుప్రతికి తరలించగా నగేష్ పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. కాగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ ప్రగతిని వివరించాలి

## సోషల్ మీడియా వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఆగస్టు 27, మనం న్యూస్ః సెల్‌ఫోన్‌ల వినియోగం, సోషల్ మీడియా కార్యక్రమాలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రగతిని వివరించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌ఎరడ్డి, టిఎస్‌టిఎస్‌సి ఛైర్మన్ పాటిమీది జగన్‌మోహన్‌రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ పథకాల గురించి నిరంతరం సమాచారం అందించాలన్నారు.





అదేవిధంగా ప్రతిపక్షాలు చేపడుతున్న దుష్ప్రచారాలను సోషల్ మీడియా ద్వారానే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు సోషల్ మీడియా వాడుతున్నారని, ఇందుకు అనుగుణంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు పని చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పతకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏదో ఒక రూపంలో అందుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ఖాతాలు యాక్టివేట్ చేసుకొని పటాన్‌చెరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన మంత్రి హరీష్‌రావు

గజ్వేల్, ఆగస్టు 27, మనం న్యూస్ః గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామానికి చెందిన గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేశం నాగరాణి కుమారుడు, కుమార్తె పంగ శివ నందన్‌కుమార్, పంగ అక్షర వీణలు 2023-24 విద్యా సంవత్సరానికి రాసిన నీట్ పరీక్షలో మెరిట్ ర్యాంక్ సాధించడంతో వారిరువురికి ఎంబిబిఎస్‌లో ఉచిత సీటు లభించింది. ఈ మేరకు వారు మంత్రి హరీష్‌రావును వెళ్లి కృతజ్ఞతా భావంతో ఆదివారం కలిసారు. ఈ సందర్భంగా మంత్రి వారిరువురికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. బాగా చదువుకొని పేద ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జెడ్పిటిసి బాలు యాదవ్, ఎంపిపి బాలేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న వ్యక్తి చింతా ప్రభాకర్

### -చింతా ప్రభాకర్‌కు టిపియు మద్ధతు




సంగారెడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః బిఆర్ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించడం పట్ల టిపియు సంఘం నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టిపియు సంఘం నాయకులు చింతా ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. అనంతరం చింత ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారన్నారు. చింత ప్రభాకర్ విజయానికి తమ సంఘం కృషి చేస్తుందని, ఈసారి భారీ మెజార్టీతో చింత ప్రభాకర్ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం యుద్ధభేరికి తరలిన యాదవులు



జిన్నారం, ఆగస్టు 27, మనం న్యూస్ః రాష్ట్రంలో యాదవులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, రిజర్వేషన్‌లతోపాటు ఇతర అంశాలపై చర్చిస్తూ నాగోల్‌లో నిర్వహించిన యాదవ సంఘం యుద్ధభేరికి పెద్ద ఎత్తున యాదవులు తరలి వెళ్లారు. సంగారెడ్డి జిల్లా యాదవుల సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, తెల్లాపూర్ ఉప సర్పంచ్ దేవేందర్ మాట్లాడుతూ యాదవులకు అన్యాయం జరుగుతుందని,రాష్ట్రంలో కేవలం నాలుగు సీట్లు మాత్రమే యాదవులకు కేటాయించారని, 60 శాతం ఉన్న యాదవులకు కనీసం 20 సీట్లు కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలసాని శ్రీనివాస్ యాదవ్, ఈటెల రాజేందర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, చిన్న శ్రీశైలం యాదవ్, కరాటే కళ్యాణిలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల యాదవ సంఘం యువత అధ్యక్షులు ప్రవదీప్ యాదవ్, నాయకులు గణేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో బీజేపి జెండా ఎగురవేస్తాం

### -ఉత్తర్‌ప్రదేశ్ ఎమ్మెల్సీ అన్వేష్‌కుమార్ సింగ్ పాటిల్

### -కాషాయమయమైన సంగారెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గంలో వచ్చే ఎన్నికలో బిజేపి జెండా ఎగురవేస్తామని ఉత్తర్‌ప్రదేశ్ ఎమ్మెల్సీ అన్వేష్ కుమార్‌సింగ్ పాటిల్ అన్నారు. బీజేపి సంగారెడ్డి నియోజకవర్గంలో అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా ఆదివారం అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో బూత్ యువ సమ్మేలన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్నో కాండ ఎమ్మెల్సీ అన్వేష్ కుమార్‌సింగ్ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దినం తెలంగాణ రాష్ట్రంలో బీజేపి పార్టీ బలపడుతుందని, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సంగారెడ్డి గడ్డపై బీజేపి గెలుపు ఖాయమన్నారు. ఇందుకు కార్యకర్తలు ధృడ సంకల్పంతో ఉండాలన్నారు. అనంతరం బీజేపి జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

### ఉత్తర్వులు అందించిన మంత్రి హరీష్‌రావు



దౌల్తాబాద్, ఆగస్టు 27, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తూ మంత్రి హరీష్‌రావు పంచాయతీ కార్యదర్శులకు ప్రొసీడింగ్ కాపీలను అందించారు. బీడీ టేకేదార్లకు, దివ్యాంగులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ఎంతో కీలకంగా పని చేశారని, వారి సేవలు అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాధర్ సంధ్య, ఎంపిడిఓ రాజేష్, ఎంపిఓ గఫూర్ ఖాద్రి, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, అనిల్, భరద్వాజ, ప్రత్యూష, గోపి, వెంకటస్వామి, రవిందర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి డిసిసిబి డైరెక్టర్ రూ. 1 లక్ష అందజేత



జగదేవ్‌పూర్, ఆగస్టు 27, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో నిర్మిస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రూ. 1 లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతు బంధు అధ్యక్షులు బట్టు సుధాకర్‌రెడ్డి, గ్రామ పార్ట నాయకులు కోరిక మేరకు పార్టీ కార్యాలయ నిర్మాణానికి తనవంతుగా రూ. 1 లక్ష అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి,తీగుల్ గ్రామశాఖ అధ్యక్షులు నాగెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగని ఐలయ్య, వార్డు మెంబర్ బట్టు ఎల్లారెడ్డి, దయ్యాల భూమయ్య, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ముగిసాయంటే అన్ని 'బంద్'

**- 10 ఏండ్లు అవుతున్నా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి అవ్వలేదు**

**- లిక్కర్ కేసులో కవిత జైలుకే... వచ్చేది బీజేపీ ప్రభుత్వమే**

**- మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది**

హుస్నాబాద్,ఆగస్టు 27,(మనం న్యూస్): ఎలక్షన్‌లు దగ్గర పడుతున్న కొద్దీ దళితబంధు, బీసీ బంధు, రైతు బంధు పథకాలు తీసుకొచ్చి ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని, ఎలక్షన్‌లు ముగిసాయంటే అన్ని పథకాలు బంద్ పెడుతాడంటూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొహలీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది అన్నారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శశాంక్ త్రివేది మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కడతా ఏవడు అడ్డు వస్తాడో చూస్తా అన్న అతను 10 ఏండ్లు అవుతున్నా ఇప్పటి వరకు కూడా గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం ఎమ్మెల్యే నిర్లక్ష్యమేనని ఆయన ఆరోపించారు. దేశంలో అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దళితులకు దళితబంధు, బీసీలకు బీసీ బంధు, గిరిజనులకు గిరిజన బంధు అంటూ మోసపూరిత వాగ్దానాలు చేసి, ఎలక్షన్‌లు ముగియగానే అన్ని పథకాలు బంద్ చేస్తాడంటూ ఆయన తెలిపారు.కవిత లిక్కర్ స్కామ్‌లో ఉంది కాబట్టే ఈడి ఆమెను ప్రశ్నించిందన్నారు. దోషి అని రుజువు అయ్యిందంటే





కవిత జైలుకు పోవడం ఖాయమన్నారు. దేశంలో ఏ ఒక్క వ్యక్తి అవినీతికి పాల్పడిన ఎవరిని కూడా మోదీ సర్కార్ విడిచిపెట్టదన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో బీజేపీ సర్కార్ వస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్, ధరలు పెరగడం వాస్తవమేనని, రాష్ట్ర ప్రభుత్వం పన్నులు తగ్గించకపోవడంతోనే ధరలు తగ్గించడం సాధ్యం అవ్వడం లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులు పన్నులు తగ్గించకుండా వచ్చే ఆదాయంతో తమ జేబులు నింపుకుని విదేశాల్లో పెట్టుబడులు పెట్టి అక్రమ సంపాదన సంపాదించుకొని అక్కడికి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల్లో సగం మందికి బీఫామ్ ఇవ్వరన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి కమలం పువ్వు మాత్రమేనని ఆయన స్పష్టం చేసారు. ప్రజలు కమలం వైపు చూస్తున్నారని, తెలంగాణలో మార్పు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆనంతరం హుస్నాబాద్ పట్టణంలోని సబ్‌స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో కలిసి సాలుదొర..సెలవు దొర అని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయపాల్ రెడ్డి, కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజు, చెక్కబండి విద్యాసాగర్‌రెడ్డి, గొల్లపల్లి వీరాచారి, ఖమ్మం వెంకటేశం, దుద్దెడ లక్ష్మీనారాయణ, చిరంజీవి, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, కౌన్సిలర్‌లు కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణుయాదవ్, బీజేవైయమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేశ్, నాయకులు తోట సమ్మయ్య, బొల్లి శ్రీనివాస్, గాదాసు రాంప్రసాద్, బోగ మహేష్కర్, తగరం లక్ష్మణ్, తదితరులున్నారు.

# కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**- అధికారంలోకి వచ్చాక అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించాలి**

**- రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్ ఖాన్**

హుస్నాబాద్,ఆగస్టు 27,(మనం న్యూస్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్‌ఖాన్ అన్నారు. పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవేని రాకేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజిద్ ఖాన్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే పథకాలను ప్రజలకు తెలిపేందుకు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆయన కోరారు. యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంతో పార్టీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మండ సుమన్, చిదురాల సురేశ్, జిల్లా కార్యదర్శి బోయిని నరేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు మ్యాదరబోయిన శ్రీకాంత్, బూరుగు సతీశ్, ముడికే ప్రశాంత్, ఆయా మండలాల అధ్యక్షులు పోచవేని శ్రీశైలం, రెడ్డి యాదగిరి, ఆసరి రఘు, నారగోని నరేందర్, చెన్నవేని విద్యాసాగర్, కూన విశ్వతేజ, అంబాల శ్రీకాంత్, ఎర్రోళ్ల చైతన్య, తదితరులున్నారు.

## ముదిరాజ్‌ల బలోపేతానికి యువజన కమిటీల నియామకం

**మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్**



పాపన్నపేట, ఆగస్టు 27, మనం న్యూస్: ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామాల్లో యువజన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని బాచారం, సీతానగరం గ్రామాల్లో పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండల యువజన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలను అందజేశారు. యువజన సంఘం అధ్యక్షులుగా గౌరగారి అల్లమయ్య, ఉపాధ్యక్షులుగా పోలీస్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కర్రెల కృష్ణ, కోశాధికారిగా జానకి శ్యామ్, కార్యదర్శిగా రావుగారి లక్ష్మీనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సీతానగరం యువజన సంఘ గ్రామ అధ్యక్షులుగా భూమనోల్ల మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా అంతనోల్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పోచమ్మరాళ్ల వేణు, కోశాధికారిగా భూమన్నోల్ల వెంకటేశం, కార్యదర్శిగా పోచమ్మరాల బేతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకకు త్వరలో నూతన కోర్టు భవనం

దుబ్బాక టౌన్, ఆగస్టు 27, మనం న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు కార్యాలయాలకు ప్రజల తాకిడి రోజురోజుకు పెరుగుతూ రద్దీగా మారుతుంది. దీంతో దుబ్బాక పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణం చేపట్టేందుకు అనువైన స్థలాలను ఆదివారం రోజున జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురాం, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం, తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో స్థలాన్ని పరిశీలించారు. వీటిలో కోర్టు భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని నిర్దేశించాలని స్థానిక తహసీల్దార్, సర్వేయర్‌కు సూచించారు. దీని ద్వారా కోర్టుకు వచ్చే వారికి కేసుల వివరాలు, కేసుల పురోగతి, కోర్టులో హాజరవడం వంటి అంశాలు సులభంగా నెరవేరుతాయన్నారు.







# బీజేపి బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

**-ముత్యంరెడ్డి ఆశయాలు శ్రీనివాస్‌రెడ్డితోనే అమలు**

**-ముత్యంరెడ్డికి ఇచ్చిన మాట తప్పిన వ్యక్తి కేసీఆర్**

**-నమ్మకానికి చిరునామా కాంగ్రెస్... మోసానికి చిరునామా బిఆర్ఎస్**

**-కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

మిరుదొడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః కేంద్రంలోని బీజేపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీలు రెండూ చీకటి దోస్తులని, పగలు ఒకరినొకరు తిట్టుకుంటూ రాత్రికి ముచ్చట్లు పెట్టుకునే పార్టీలని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి చేపట్టిన ఆత్మ గౌరవ యాత్ర ఆదివారం రోజున అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో వందవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నాడు ముత్యంరెడ్డి దుబ్బాకను ఏ రకంగా అభివృద్ధి చేయాలనుకున్నాడో అవే ఆశయాలను తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నేడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సైతం ఆ దిశగా పయనించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఒకనాడు ముత్యంరెడ్డి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నో రకాల కార్యక్రమాలు, ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పథకాల అమలు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. నేటికీ నియోజకవర్గంలో చాలా చోట్ల ముత్యంరెడ్డి హయాంలో వేసిన రోడ్లే చెక్కు చెదరకుండా ఉన్నాయంటే ఆయనకు ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుందన్నారు. డ్రిప్ సిస్టమ్, టిటిడి కళ్యాణ మండపాలు, జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూళ్లు ఇవే కాకుండా ఎన్నో పథకాలు నియోజకవర్గ ప్రజలకు అందిస్తూనే గ్రామగ్రామాన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించారన్నారు. కానీ నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలకు ఏమీ చేయకుండానే అన్నీ తామే చేసామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడిచినా ఏ ఒక్క గ్రామంలోనూ పూర్తిగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించలేదని విమర్శించారు. నాడు నర్సాపూర్ నిండు సభలో ముత్యంరెడ్డికి పదవి ఇస్తానని మాట ఇచ్చి తప్పిన వ్యక్తి కేసీఆర్ అని, అలాంటి వ్యక్తి నేడు ప్రజలకు ఇచ్చే మాటలను ఎవరు కూడా నమ్మవద్దన్నారు. నమ్మకానికి చిరునామా కాంగ్రెస్ అయితే, మోసానికి చిరునామా బిఆర్ఎస్ అన్నారు. నేడు రైతులకు రుణమాఫీ లక్ష రూపాయల వరకు రుణమాఫీ అని చెప్పి కేవలం రూ. 20 వేలు మాత్రమే మాఫీ చేయడం రైతులను అవమానించడమే అన్నారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పిన హామీ నేటికీ పూర్తి చేయలేని కేసీఆర్ సర్కార్ నేడు ఇల్లు నిర్మించుకుంటే రూ. 3 లక్షలు ఇస్తామని ఏ రకంగా చెప్తుందని ప్రశ్నించారు. బీజేపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలపై నిత్యావసరాల ధరలు పెంచి మోయలేని భారం వేశాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, రూ. 4 వేల పింఛన్, ఎస్సీ ఎస్టీ సోదరులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 6 లక్షలు మంజూరు చేస్తామని ప్రకటించారు. ముత్యం రెడ్డి ఆశయ సాధనలో ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని దుబ్బాక నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధి అన్ని రకాలుగా జరుగుతుందన్నారు. దుబ్బాక, సిద్దిపేట రెండు కళ్లు అని చెప్పుకునే మంత్రి హరీష్‌రావు దుబ్బాకపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి అభివృద్ధి అంశాన్ని కేవలం సిద్దిపేటకే తన్నుకుపోవడం దేనికి నిదర్శనమన్నారు. బిఆర్ఎస్, బీజేపి నాయకులు మోసపూరిత మాయమాటలతో మళ్లీ గ్రామాల్లోకి వస్తున్నారని, వారిని అక్కడే నిలదీసి వెనుదిరిగి పంపాలని వారు సూచించారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఇందుకు చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని దుబ్బాక అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని, తద్వారా ప్రజా నేత ముత్యంరెడ్డి ఆత్మ శాంతిస్తుందన్నారు.






# బిఆర్ఎస్‌తోనే పేద ప్రజల సంక్షేమం

**-గత ప్రభుత్వాలు ప్రజలకు చేసింది శూన్యం**

**-బీజేపి, కాంగ్రెస్ మాటలు వింటే మోసపోతాం**

**-మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**-బీజేపి, కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన యువత**



మిరుదొడ్డి, ఆగస్టు 27, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందుతున్నాయని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే పాకులాడాయని విమర్శించారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన యువకులు బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎంపి ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతిపక్షాలకు ఎన్నికలు వస్తే తప్ప ప్రజలు గుర్తుకు రారని, ఎన్నికలప్పుడే వచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని, ఆ మాటలు వింటే పూర్తిగా మోసపోతామన్నారు.దుబ్బాక నియోజక వర్గ ఉప ఎన్నికలో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఎమ్మెల్యే ఇంత వరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రైతులకు ఎడ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నేటికీ ఇచ్చిన దాఖలాలు లేవని, ప్రతిపక్షాలవి కేవలం మాటలకే పరిమితమని, కానీ బిఆర్ఎస్ పార్టీ వాటిని చేతల్లో చేసి చూపెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు ఏదో ఒక రూపంలో అందుతున్నాయంటే అతిశయోక్తి కాదన్నారు. దుబ్బాకలో రఘునందన్‌రావుకు నూకలు చెల్లాయని, వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్‌లు కూడా దక్కవన్నారు. త్వరలోనే తిమ్మాపూర్ నుండి అల్వాల, మిరుదొడ్డి నుండి కొండాపూర్ వరకు ఆర్ అండ్ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మిగిలిన కుల సంఘాల భవనాలకు సైతం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇస్తున్నానన్నారు. కొండాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాటలు వింటే నట్టేట ముంచుతారని, కావున ప్రజలు సీఎం కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించి అభివృద్ధి పట్టాలెక్కిన తెలంగాణను ఇలాగే కాపాడుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాయిలు, ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కర చారి, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటయ్య, సర్పంచ్ కవిత రాజు, మండల పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, రవి, తెరాస నాయకులు లింగం, నంట బాపురెడ్డి, గుండం రాజ మహేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్, చార్వాక కుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



